కర్నూలు । నంద్యాల
వార్త
11 డిసెంబర్, 2023 సోమవారం పేజీలు 4

## బిసిల హక్కులపై పోరాడుతున్న యోధుడు.. నక్కలమిట్ట శ్రీనివాస్..

### - మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



**కర్నూలు విద్య, డిసెంబరు 10, ప్రభాతవార్త:** రాజ్యాంగ పరంగా వెనుకబడిన వర్గాల వారికి కల్పించబడిన హక్కులు పరిరక్షణకై పోరాడుతున్న యోధుడు నక్కలమిట్ట శ్రీనివాసులు అని రాజ్యసభ మాజీ సభ్యుల టీజి వెంకటేష్ అన్నారు. నగరంలోని టీజివి కళాక్షేత్రంలో నక్కలమిట్ట శ్రీనివాసులు ఆత్మకథ నాజీవితం జ్ఞాపకాలు అన్న పుస్తకాన్ని ఆయన ఆదివారం మాజీ ఎంపీ బుటా రేణుకతో కలిసి అవిస్కరించారు. ఈసందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలుగకుండా వాటిని కాపాడుకోవడంలో బిసిలందరిని ఐక్యమత్యంతో కలుపుకొని పోరాటం చేస్తున్న వ్యక్తి శ్రీనివాసులు అన్నారు. తాను వైశ్యకులానికి చెందినవాడిని అయినప్పటికి వైశ్యులతో వెనుకబడిన వారి అభివృద్ధికి కృషిచేస్తున్నప్పటికి తనపై ఎటువంటి కులము ద్ర వేయకుండా బిసి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలందరు తనను ఎంతగానో అదరిస్తు అభిమానిస్తున్నారని టీజీ వెంకటేష్ తెలిపారు. ఓసిలందరు చెడ్డవారు, బిసిలందరు మంచివారు అని ఎప్పుడు భావించరాదని మనష్యుల ప్రవర్తనను బట్టి వారి నడవడికను బట్టి మంచివారు. చెడ్డవారు ఉంటారని గమనించాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ఫలాలు పేదవారికి అందాలంటే ధనవంతులైన వారికి రిజర్వేషన్ వర్తించకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటి బిసి లీడర్ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కర్నూలులో ఏర్పాటు చేయడం జరిగిందని అది నక్కలమిట్ట కృషితో జరిగిందని ఈసందర్భంగా అభినందించారు. రాజ్యాంగం రక్షింపబడాలన్న, దేశం అభివృద్ధి చెందాలన్న ప్రజల కోసం కష్టపడి సేవా కార్యక్రమాలు చేపట్టేవారికి తమ ఓటును వేసేలా ప్రజలు నిర్ణయించుకోవాలని టీజి వెంకటేష్ కోరారు. ఈకార్యక్రమంలో పట్నం రాజేశ్వరీ, రిటైర్డు డిఎస్పీలు శ్రీదర్, మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆర్థిక మంత్రి ఆదేశాలు



**బేతంచెర్ల, డిసెంబర్10, ప్రభాతవార్త:** మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గుత్తేదారులను, అధికారులను ఆదేశించారు. ఆదివారం మండల పరిధిలోని గోరుమాను కొండ సమీపంలో నిర్మిస్తున్న మహాత్మా జ్యోతిరావ్ పూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అలాగే రూ.4కోట్లతో నిర్మిస్తున్న ఎంఎస్ఎంఈ సెంటర్ నిర్మాణపనుల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. రూ.35కోట్లతో నిర్మిస్తున్న ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలల భవనాల పనులను ఆయన పరిశీలించారు. రూ.78లక్షలతో చేపట్టిన ఆర్అండ్‌బీ ఇన్‌స్పెక్షన్ బంగ్లా పునరుద్ధరణ పనులను మంత్రి పరిశీలించడం జరిగింది. ఆయా భవనాల నిర్మాణాల ఆకృతుల్లో పలు పనుల్లో స్వల్పమార్పులను చేయాల్సిందిగా మంత్రి ఆదేశించారు. పనులన్నింటిని త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులను, అధికారులను ఆదేశించడం జరిగింది. ఆయన వెంట నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, ఆర్అండ్‌బీ ఏఈ మునిస్వామి, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

## యాప్‌లో.. ముఖహాజరు.. ఉపాధ్యాయుల్లో.. బేజారు..!

"రాష్ట్రంలో ఉపాధ్యాయుల పనితీరును మెరుగు పరిచేందుకు తీసుకున్న చర్యల్లో భాగంగా ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా ఏర్పాటు చేసిన ముఖ హాజరుతో ఉపాధ్యాయులు బేజారు పడుతున్నారు.. ముఖ్యంగా యాప్‌లో సెలవు పెట్టేందుకు సీఎల్ అనగా క్యాజువల్ లీవ్‌ను వేస్తే అది కాస్తా అబ్సెంట్‌గా నమోదు చూపిస్తుండడంతో ఉపాధ్యాయులు బెంబేలు పడుతున్నారు.. అంతేకాక అత్యవసరం పడి సగం రోజు సెలవు పెట్టేందుకు ప్రయత్నిస్తే యాప్‌లో ఆఫ్ డే ఆప్షన్ కనిపించడం లేదు.. దీంతో వారు సగం రోజు సెలవులకు నోచుకోవడం లేదు.. యాప్‌తో ఇబ్బందులు పడుతుండడంతో దానిని సరిచేయాలని ఉపాధ్యాయులు, వారికి సంబంధించిన ఉపాధ్యా సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి"..

- యాప్‌తో ఇక్కట్లు.. సీఎల్ వేస్తే.. అబ్సెంట్..
- యాప్ లోపంతో సెలవు పెట్టేందుకు ఇబ్బందులు..
- ఆఫ్ డే సెలవులకు యాప్‌లో కనిపించని ఆప్షన్..
- యాప్‌ను సరిచేయాలంటున్న ఉద్యోగులు.. ఉపాధ్యాయులు..

**కోసిగి, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో నిత్యం ఉపాధ్యాయుల హాజరు నమోదు కోసం విద్యాశాఖ అధికారులు ఈ విద్యా సంవత్సరం నుండి ఫెషియల్ రికగ్నిషన్ బేస్డ్ అటెండెన్సు సిస్టమ్ (ఎఫ్ఆర్‌బిఎఎస్) విధానాన్ని అంటే ముఖ హాజరును అందుబాటులోకి తీసుకువచ్చింది.. ఈ ముఖ హాజరు యాప్‌లో తరుచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటం ఆఫ్ డే సెలవుల విషయంలో ఆప్షన్‌లు ఇవ్వకపోవడం వంటి సమస్యలతో ఉపాధ్యాయులు తర్జన భర్జన పడుతున్నారు.. మరోవైపు అధికారులు ఉదయం 9 గంటల 10 నిమిషాలలోపు యాప్‌లో హాజరు నమోదు చేయని వారి పేర్లను విద్యాశాఖ కార్యాలయంలోని డ్యాష్ బోర్డు ద్వారా కమీషనర్ నోటీసుకు పంపుతామంటూ ఒత్తిడి చేస్తున్నారంటూ ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ముఖ్యంగా ఉదయం పూట యాప్‌లో సీఎల్(క్యాజువల్ లీవ్) అప్లై చేసిన వారికి అబ్సెంట్‌గా చూపుతుండటంతో ఉపాధ్యాయులు తలలు పట్టుకుంటున్నారు..

• వివరాలు 2లో



## లబ్ధిదారులకు భూపంపిణీ చేపట్టిన.. ఘనత వైఎస్సార్‌సీపీదే..!

- త్వరలోనే రెండవ విడత భూపంపిణీ చేపడతాం
- అందరు కలిసికట్టుగా గ్రామాలను అభివృద్ధి చేసుకోండి : ఎమ్మెల్యే కాటసాని



**బనగానపల్లె, డిసెంబర్10, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం పొదుపు భవనంలో జగనన్న భూపంపిణీ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డిలు హాజరయ్యారు. అనంతరం లబ్దిదారులకు భూపంపిణీ పట్టాలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అందజేశారు. లబ్దిదారులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలతోపాటు అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తుందన్నారు. జగనన్న భూపంపిణీ కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె మండలంలోని పలుకూరు, రామతీర్థం, చెరువుపల్లె, బీరవోలు గ్రామాలకు సంబంధించి 532 మంది లబ్ధిదారులకు 869.99 ఎకరాల భూపంపిణీని తన చేతుల మీదుగా చేపట్టడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. అర్హులైన వారికి మళ్లీ రెండవ విడతలో భూపంపిణీ కార్యక్రమాన్ని త్వరలో చేపడతామని చెప్పారు. నిత్యం ప్రజల కోసం కష్టపడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని తనను మళ్లీ ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెరువుపల్లె చిన్నపుల్లయ్య, అల్లె సురేష్‌రెడ్డి, జిల్లెల్ల శంకర్‌రెడ్డి, శివరామిరెడ్డి, తూర్పింటి శ్రీనివాసరెడ్డి, పండ్లాపురం రామిరెడ్డి, నందివర్గం చంద్రశేఖర్‌రెడ్డి, మెటికెల నారాయణ, నందవరం తుల సీశ్వరరెడ్డి, కోడూరు రామచంద్రారెడ్డి, మిట్టపల్లె రామకృష్ణారెడ్డి, గాలి హనుమంతరెడ్డి, వంగల సురేష్ కుమార్‌రెడ్డి, లింగాల పెద్దశివారెడ్డి, కానాలనాగేశ్వరరెడ్డి, కె.వి.సుబ్బారెడ్డి, కుమ్మరి సురేష్, పత్తి రాముడు, బండి బ్రహ్మానందరెడ్డి, ఆర్ఐ రాఘవేంద్రరావు, సీనియర్ అసిస్టెంట్ పుల్లయ్య, వీఆర్వోల సంఘం అధ్యక్షులు సురేష్‌కుమార్‌రెడ్డి, వీఆర్వోలు అమ్రేష్, ప్రసాద్, అబ్దుల్, మహనంది, వంశీ, గోపాల్, వెంగన్న, సురేంద్ర, వెంకటరామయ్య, మద్దిలేటిస్వామి, ఈశ్వర్‌రెడ్డి, నాగేశ్వరరావు, మదార్, గోపాల్, వైసీపీ నాయకులు కొట్టె రవి, నాగేంద్ర, బండికారి వెంకటయ్య, రామతీర్థం సర్పంచ్ సురేష్ నాయుడు, లబ్దిదారులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన.. మల్లన్నక్షేత్రం..!

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో కార్తికా నాల్గవ ఆదివారంనాడు శ్రీశైల క్షేత్రం పులకించింది. భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యాలో ఆలయాన్ని సందర్శించారు. కార్తికమాసంలో ప్రభుత్వ పెలవుదినాలు, కార్తిక సోమవారాలలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది. ఎక్కడ చూసిన ఓంకార నాధంతో అద్యాత్మికత ఉట్టిపడుతుంది. క్షేత్రంకు నలువైపుల భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయింది. శ్రీస్వామిఅమ్మవార్ల దర్శన బాగ్యం కోరకు బక్తులు పెద్ద ఎత్తున శ్రీశైలంకు తరలివచ్చారు. భక్తులు వేకుజాముననే పాతళ గంగమ్మ వద్ద పుణ్యస్నానాలు అచరించి మ్రొక్కులు తీర్చుకుంటూ ఆలయ గంగందర మండపం వద్ద కార్తిక దీపాలని వెలిగిస్తూ భక్తి శ్రద్దలతో తమను చల్లాగా చూడు స్వామి అంటూ మల్లన్న స్వామిని మనసార వేడుకుంటున్నారు. క్షేత్రంలో ఎక్కడ చూసిన భక్తి పారవశ్యంతో మురిసిపోతున్నారు.



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్10, ప్రభాతవార్త :**

**దర్శనం ఏర్పాట్లు:** కార్తికమాసంలో ప్రభుత్వ సెలవుదినాలు, కార్తిక సోమవారాలు మరియు కార్తికపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

**సిబ్బందికి ప్రత్యేక విధులు:** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది. కార్యనిర్వహణాదికారి పెద్దిరాజు ఎప్పటికప్పుడు దర్శనం క్యూలైన్లును, ఆర్జిత క్యూలైన్లు ఆలయ ప్రాంగాణాన్ని పరిశీలిస్తు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

**దర్శనం ఏర్పాట్లు:** కాగా భక్తుల రద్దిని ధృష్టిలో పెట్టుకోని వేకువజామున గం.3.00లకు ఆలయ ద్వారాలు తెరచి, ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున గం.3.00లకు ఆలయ ద్వారాలు తెరచి, ప్రాతకాల పూజల అనంతరం..

2లో



## ఒక్కరి కోసం వేయ్యికిపైగా.. ఇళ్లు బలి..!

### - మాజీ సర్పంచువాసగిరిసాయికృష్ణమూర్తి.



2లో

సహజంగ వందమంది కోసం ఒక్కరి బలి చేయవచ్చు కాని ఒక్కడి కోసం వేయికిపైగా ఇళ్లను నిర్బందించడం ఎంత మాత్రం ఉపేక్షించకూడదని మేజరు గ్రామ పంచాయితీ మాజీ సర్పంచు వాసగిరిసాయికృష్ణమూర్తి, వాసగిరి శోబారాణిలు అన్నారు. ఆదివారం వారు తమ నివాసములో విలేకర్లతో మాట్లాడుతూ కోవెలకుంట్ల పట్టణంలో దాదాపు 30సంవత్సరాల క్రితం గాందీనగరు అనే కాలనీ ఏర్పాటు చేయడము జరిగింది. అయితే అక్కడ తాము సర్పంచుగా కొనసాగేసమయంలో కాలనీ ఎన్ట్రెన్సులో సిసి రోడ్డు వేయడం జరిగింది. ఆసమయంలో అక్కడున్న మల్లారెడ్డి అనే వ్యక్తి అడ్డు పడాటానికి యత్నించారు.

**కోవెలకుంట్ల, ప్రభాతవార్త :**



కాని.. తర్వాత సర్దుకొని పోయాడు. అయితే తాము సర్పంచుగా ఉన్న మూడు టర్ములు అడ్డు పడటానికి ప్రయత్నించాడు. కాని ఎలాంటి సహసము లేయలేదు. ప్రస్తుతము గాందీనగరులో 1000 కుటుంబాలు నివాసము ఉంటున్నాయి. ఇటీవల కొన్ని లక్షలు వెచ్చించి అక్కడ చాలా గట్టిగా వెడల్పుగా సిసిరోడ్డు కూడా వేశరు గతంలో కూడా వేశారు అయితే దాని ముందుర సిసి రోడ్డు వేసి మొక్కలు కూడ నాటించారు దానికి ఎంతో సంతోషము కాని అదే కాలనీలో నివసముండే 1000 ఇళ్లకు వెల్లే రస్తారు ఒక వ్యక్తి అడ్డు పడి.. రోడ్డుకు అడ్డుండా గోడ నిర్మాణము చేస్తుంటే దానికి ప్రతిగటించాల్సింది పోయి ఏకంగా...

## బీసీకి.. బ్రహ్మారథం..!

- అంకిరెడ్డిపల్లెలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే
- వచ్చే ఎన్నికల్లో ఆదరించాలంటూ మహిళలకు వినతి



**కొలిమిగుండ్ల, డిసెంబర్10, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు బ్రహ్మారథం పట్టారు. ఆదివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అంకిరెడ్డిపల్లె గ్రామంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి స్థానిక నాయకులు నంద్యాల రామేశ్వరరెడ్డి, నారాయణరెడ్డిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీధి వీధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అంకిరెడ్డిపల్లె గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినప్పటికి గత ఎన్నికల్లో తనను ఆదరించలేదని వచ్చే ఎన్నికల్లోనైనా తనకు ఓటువేసి అండగా నిలవాలని గ్రామస్థులను అభ్యర్థించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి రూ.15వేలు ఇస్తానంటూ రూ.2వేలు వెనక్కు లాగేసుకుంటున్నారని విమర్శించారు. ఇంట్లో పిల్లలందరికి అమ్మఒడి ఇస్తానన్న సీఎం జగన్ ఒక్కరికి మాత్రమే అమ్మఒడి ఇస్తూ మాట తప్పారని విమర్శించారు. కొలిమిగుండ్ల మండలానికి ప్రధాన జీవనాధారమైన నాపరాతి పరిశ్రమను వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిందని విమర్శించారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఎన్నికలకు ముందు రాయల్టీ చెక్‌పోస్టు ఎత్తివేస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేశారని విమర్శించారు. రాయల్టీ, డీఎంఎఫ్, డెడ్‌రెంట్ తదితర అన్ని పన్నులను వైసీపీ ప్రభుత్వం ఇష్టానుసారంగా పెంచి నాపరాతి పరిశ్రమ ఉనికి కోల్పోయేలా చేసిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఆదరిస్తే సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దడంతోపాటు రాష్ట్ర రూపురేఖలు మారుస్తామని బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. అంకిరెడ్డిపల్లె గ్రామంలో కనీసం తాగునీటి సమస్యను కూడా వైసీపీ నాయకులు తీర్చలేకపోయారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు. నాపరాతి గనులను పూర్తిగా కుంగదీసిన వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వరరెడ్డి, టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు మూలె రామేశ్వరరెడ్డి, నంద్యాల నారాయణరెడ్డి, పెద్దరాజు, రామచంద్రారెడ్డి, రవిప్రకాష్‌రెడ్డి, నంద్యాల ఈశ్వరరెడ్డి, పీసీరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్పిరిట్, వ్యాపారానికి అడ్డాగా మారిన.. నల్లమల అడవులు..!?

- సెలవులో వెళ్లిన అటవీ క్షేత్రస్థాయి అధికారి ఎలా దాడులు చేస్తారు..!
- పెద్దపులుల అభయారణ్యంలో నాటుసారా స్పిరిట్ తయారి కేంద్రాలు
- ఆ అధికారి చేసిన అవినీతి బాగోతాలపై సోషల్ మీడియాలో వైరల్
- పట్టుబడిన నాటుసారా 750లీటరులు ఏమైంది

ఇప్పటి వరకు నల్లమల అడవులో పెద్దపులుల అభయారణ్యం పరిధిలో విచ్చలవిడిగా నాటుసారా తయారి కేంద్రాలను అడ్డగా చేసుకోని అక్రమ మార్గంలో నాటుసారా వ్యాపారంను జోరుగా కొనసాగిస్తున్న విషయం అందరికి తెలసిందే.. పెద్దపులుల అభయారణ్యంలో వన్యప్రాని విభాగంలో అనుమతులు లేకుండా అడవులోకి ప్రవేశిస్తే వన్యప్రానుల చట్టం క్రింద కేసులు నమోదు చేసే అటవీశాఖ అదికారులు నాటుసారా తయారి కేంద్రాలకు అడ్డగా మారీన నల్లమల అడవులో సరికొత్త వ్యాపారంను అటవీశాఖ అధికారులు ప్రారంభించారనే విమర్శలు సోషల్ మీడియాలో విపరితంగా వైరల్ అవుతున్నాయి. నంద్యాల - ప్రకాశం జిల్లాల సరిహద్దులో అటవీ ప్రాంతంలో రహస్యంగా స్పిరిట్ తయారి కేంద్రాలను కొనసాగిస్తున్నారనే ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి.



**ఆత్మకూరు డిసెంబర్10, ప్రభాతవార్త:** నల్లమలలో అడవులో జరుగుతున్న అక్రమ నాటుసారా, స్పిరిట్ వ్యాపారాలపై పాఠకులకు ప్రత్యేక కథనంను అందించనుంది. నంద్యాల జిల్లా శ్రీశైలం, నాగార్జునసాగర్ పెద్ద పులుల అభయారణ్యంలో దాదాపు 60కి పైగా బేసుక్యాంపులు, ఎన్ఎస్‌టిఆర్ ఫీల్డ్ డైరెక్టర్, వైల్డ్‌లైఫ్ చీఫ్ కన్సలేటర్, వన్యప్రాని విభాగంలో పరిపాలన అధికారిగా డిప్యూటి డైరెక్టర్‌తో పాటుఅడిషినల్ డిఎఫ్ఓ, 5మంది అటవీ క్షేత్రస్థాయి అధికారులు, ఎఫ్ఎస్ఓలు, ఎఫ్‌బిఓలు, ఏబిఓలు ప్రొటెక్షన్ వాచ్చరులతో నిత్యం పర్యవేక్షణ కొనసాగిస్తున్న అటవీశాఖ అధికారులు ఇంట్లోనే ఇంటి దొంగలను పట్టుకోవడంలో ఉన్నతాధికారులు విఫలమైయారని చెప్పవచ్చు. గత వారం రోజుల క్రితం ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని రెండు జిల్లాల సరిహద్దులో ఓ నాటుసారా బట్టిపై అటవీశాఖ అధికారులు దాడులు చేశారు. ఈ దాడులో కేవలం ఒక అధికారి మాత్రమే వెళ్లారు. రేంజ్ పరిధిలో పర్యవేక్షణచేయాల్సిన అధికారి 1వతేది నుంచి 5వతేది వరకు సెలవు తీసుకొని వెళ్లినట్లు అటవీశాఖ అధికారుల లెక్కలు చెబుతున్నాయి.

• వివరాలు 2లో

# యాప్‌లో ముఖ హాజరు..ఉపాధ్యాయుల్లో బేజారు..!

**(మొదటిపేజీ తరువాయి ) :** గతంలో పాఠశాలకు ఒక ట్యాబ్‌ను అందజేసి దాని ద్వారా ఆ పాఠశాల లోని ఉపాధ్యాయు లందరూ అటెండెన్స్‌ను నమోదు చేసేవారు.. ప్రస్తుతం ఫేషియల్ యాప్‌ను ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా తమ స్మార్ట్‌ఫోన్‌లో ఫేషియల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేయాల్సి ఉంది.. ఈ ఏడాది దసరా పండుగ తరువాత అధికారులు, ఉపాధ్యా యుల హాజరు విషయంలో నూతనంగా మార్గదర్శ కాలను విడుదల చేసారు. ఈ యాప్‌లో ప్రతి ఉపా ధ్యాయుడు ఉదయ 9 గంటల 10 నిమిషాలలోపు లొకేషన్‌లో తమ ముఖ హాజరు నమోదు చేయా లంటూ అధికారులు ఆదేశాలు జారీ చేసారు.. సెలవు కావలసిన వారు సైతం యాప్ లోనే 9 గంటలలోపు క్యాజువల్‌లీవ్ అప్లై చేయాలని ఆదే శిస్తూ మార్గదర్శకాలను విడుదలచేసారు.. ఉద యం పాఠశాలలకు వచ్చే సమయం, సాయంత్రం పాఠశాల నుంచి వెళ్లే సమయాలలో (ఇన్‌టైం, అవుట్‌టైం) నిత్యం తప్పని సరిగా ఈ ఫేషియల్ యాప్‌లో ఉపాధ్యా యులు ముఖ హాజరు నమోదు చేయాల్సి ఉంది.. ఈ యాప్‌లో హాజరు నమోదుకు సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు..

**తలెత్తుతున్న సాంకేతిక సమస్యలు:** యాప్‌లో ఉదయం పూట సిఎల్ అప్లై చేస్తే రిపోర్సులో అబ్సెంట్‌గా చూపిస్తోంది.. దీంతో కొన్ని జిల్లాలో కొంత మంది అధికారులు రెండు పూటలా సిఎల్ అప్లై చేసి మధ్యాహ్నం వచ్చి హాజరు నమోదు చేసుకోవాలని, దీనివల్ల ఉదయం పూట అబ్సెంట్ కనిపించకుండా ఉంటుందని సూచిస్తున్నారు.. కానీ రెండో పూట వచ్చి హాజరు వేయబోతే యాప్ తీసుకోవడం లేదంటూ ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారు..ఒకవేళ యాప్ తీసుకున్నా సీఎల్ అప్లై చేసారు కనుక వీలుకాదు అని వస్తుందని వాపోతున్నారు.. ఈ విషయంలో జిల్లా స్థాయి విద్యాధికారులను సంప్రదించినా పరిష్కారం దొరకడం లేదంటూ విచారం వ్యక్తం చేస్తున్నారు.. కాగా ఈ విషయంలో జిల్లా అధికారులు కూడా ఇబ్బంది పడుతున్నట్లు చెబుతున్నారు.. ఇక రెండవ పూట సిఎల్ పెట్టుకుని వెళ్లాలి అనుకుంటే ఉదయం 9 గంటలలోపే అప్లై చేయాలి అని యాప్‌లో చూపుతోంది.. అత్యవసర సమయంలో మధ్యాహ్నం నుంచి సెలవు పెట్టవలసిన ఉపాధ్యా యులు ఎలా అప్లై చేసుకోవాలో తెలియక గందర గోళ పరిస్థితి నెలకొంది.. అంతేకాక ఉదయం పూట సగం రోజుకి సెలవు పెట్టిన వారు మధ్యా హ్నం నుంచి రెండవ పూట కొనసాగించడానికి ప్రయత్నిస్తే 'డేట్ ఓవర్ లాప్' అనే మెసేజ్ వస్తుందని, ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు.. అప్పుడుది దీనివల్ల ఒకపూట సెలవు అప్లై చేసిన వారు రెండో పూటకి సెలవు అవసరమైతే కొనసాగించుకోలేక పోతున్నారు.. ఈ యాప్ అప్డేట్ అయినప్పుడల్లా కొన్ని కొన్ని స్మార్ట్ ఫోన్లలో పనిచేయడం లేదని ఉపాధాయులు చెబుతున్నారు..దీంతో తాము సెలవులను వాడుకునేందుకు నష్టపోతున్నామని ఈ యాప్‌ను సరిచేయాలంటూ ఉన్నతాధికారులను కోరుతున్నారు..

# స్పిరిట్, వ్యాపారానికి అడ్డగా మారిన నల్లమల అడవులు...!?

**(మొదటి పేజీ తరువాయి ) :** అయితే ఈ క్రమంలోనే కర్నాటక రాష్ట్రంలోని బెంగూళూరుకు చెందిన పలు ప్రముఖ వ్యాపారులతో చేతులు కలిపి లక్షల రూపాయాలు స్పిరిట్ 100 ఎంఎల్ లీటరులు తన వాహనంలో తీసుకొని వెళ్లి ఇచ్చినట్లు సోషల్ ఈడియాలో వైరల్ అవుతుంది. మరో వైపు నాటుసారా బట్టి దగ్గర పట్టుబడిన 750 లీటర్ల నాటుసారా ఏమైంది అనేది తేలడం లేదు. అక్కడే బట్టిల దగ్గర పట్టుబడిన ఇద్దరు మహిళలను సారా కేసులో అటవీశాఖ అధికారులే తప్పించారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం కొత్త తరహా వ్యాపారానికి అటవీశాఖ అధికారులే కొమ్ముకాస్తున్నారనే విమర్శలు వెలువడుతున్నాయి. ఒక వైపు వన్యప్రానుల సంరక్షణ మరో వైపు పర్యావరణం పరిరక్షణ చేయాల్సిన అధికార యంత్రాగమే తప్పుదొవ పడుతుంది. దీనిపై ఇప్పటికే అటవీశాఖ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యల వెళ్లిన నోరుమెదపకుండా ఎందుకు మౌనం పాటిస్తున్నారనే విమర్శలు వెలువడుతున్నాయి. ఏదిఏమైన్నప్పటికి నల్లమల అడవులో అటవీశాఖ అధికారులే ఈ వ్యాపారంను కొనసాగిస్తున్నారని విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. నాటుసారా బట్టీల దాడిపై వెనుక ఉన్న రహాస్యం ఏమిటి అనేది తోటి ఉదో ్యగులకు అర్థం కావడం లేదు. ఎఫ్‌బిఓలు విధి నిర్వహాణలో ఉండగా రికార్డు ఆ అధికారి ఎందుకు చేయాల్సి వచ్చిందనే విమర్శలు ఉన్నాయి. ప్రొటెక్షన్ వాచ్చరులతో ఎందుకు సంతకాలు పెట్టించుకోవడం జరిగింది. అసలు నల్లమల అడవులో నిజంగానే స్పిరిట్ వ్యాపారం కొనసాగేందుకు అటవీశాఖ అధికారులు కొమ్ముకాస్తున్నారనే విమర్శలు అధికంగా వినిపిస్తు ్న్నాయి. ఇదే నిజమైతే నల్లమల అటవీ ప్రాంతంలో పలు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్తలు ఎంతో మంది స్పిరిట్ వ్యాపారానికి అటవీశాఖ అధికారులే తెరవేసిన్నట్లుగా వినిపిస్తున్నాయి. ఏదిఏమైన్నప్పటికి వన్యప్రా నుల సంరక్షణ చేయాల్సిన అటవీశాఖ అధికారులు అక్రమ వ్యాపారులతో చేతులు కలిపి ముందుకు వెళ్లే అధికారులపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.

ఈ విషయంపై ఆత్మకూరు డిప్యూటి డైరెక్టర్ ఆలెన్ చాంగ్ టేరాన్‌తో మాట్లాడేందుకు కార్యాలయం దగ్గరకు వెళ్లాగ విషయం తెలుసుకున్న అధికారి తొందరగా పనిఉందని ప్రభాతవార్తకు ఎలాంటి సమాదానం చెప్పకుండా వెళ్లారు. పోన్‌చేస్తే పోన్ రింగు అవుతున్న స్పందించడం లేదు.

# భక్తులతో పోటేత్తిన మల్లన్నక్షేత్రం

**(మొదటి పేజీ తరువాయి ) :** వేకువజామున గం.4.30ల నుంచి సాయంకాలం గం.4.00ల వరకు దర్శనాలు కల్పించబడ్డాయి.అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5.30ల నుంచి దర్శనాలు కొనసాగాయి.

ఈ రద్దీ రోజులల్లో భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది.అదే విధంగా రద్దీరోజులలో గర్భాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి.రెండు విడతలుగా ఆర్జిత చండీ హోమము మరియు రుద్రహోమం జరిపించబడుతున్నాయి.గర్భాలయ ఆర్జిత అభిషేకాలు,సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేయబడ్డాయి.భక్తుల సౌకర్యార్థం శ్రీస్వామిఅమ్మవార్ల అలంకార దర్శనం మాత్రమే అవకాశం కల్పించబడింది.అదే విధంగా కార్తికమాసంలో మొత్తం 13 రోజులు (భక్తులరద్దీ అధికంగా ఉండే రోజులు)శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం కూడా నిలుపుదల చేసి శ్రీస్వామివార్ల అలంకార దర్శనం మాత్రమే కల్పించబడింది.

**కార్తికదీపోత్సవం:** భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడ శివవీధి మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

లడ్డుప్రసాదాలు:- కార్తికమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యాలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయి.మొత్తం 10 కౌంటర్లల ద్వారా ఈలడ్డు ప్రసాదాలు విక్రయించబడుతున్నాయి.

**క్యూలైన్లలో అల్పాహారం:** కార్తికమాసమంతా క్యూకాంప్లేక్స్‌లో వేచిఉండే భక్తులకు నిరంతరం అల్పాహారం,బిస్కేట్లు మరియు మంచీనీరు,అందజేయబడుతున్నాయి.అదే విధంగా ఈ ఉధయం వేళలలో వేడిపాలు కూడా అందజేయబడ్డాయి.

అన్నప్రసాద వితరణ:-భక్తులకు అన్నదాన భవనంలో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదల వితరణ చేయబడుతున్నాయి.అలాగే సాయంత్రం 6.30 గంటల నుండి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది.

**సాంస్కృతిక కార్యక్రమాలు:** ఆలయ నిత్యకళావేదిక వద్ద ప్రతిరోజు ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# ఒక్కరి కోసం వేయ్యికిపైగా ఇళ్లు బలి

**(మొదటి పేజీ తరువాయి ) :** గ్రామ పంచాయితీ సిబ్బంది అక్కడకు పోయి అతనికి హద్దులు చూపించడం ఎంత మాత్రము సమంజసము కాదు ఇది అ పంచాయిత చేతకాఇన తనానిక నిదరమని ఆరోపించారు. ఇది ఏకంగా అసమర్థ గ్రామ పంచాయితీ పాలని అన్నారు. యుగాలు మారిన కూడా దర్మము ఏనాడు తప్పకూడదు నాడు త్రేతాయుగము పాండవులు అరణ్య వాసము వెళ్ల సమయంలో 12సంవత్సరాలు వనవాసము ఒక ఏడు అగ్నాతవాసము అంటేమొత్తం 13 సంవత్సరాఉలు అ యుగ దర్మము ప్రకారము ఒకకి సంబందించిన అస్థి 13సంవత్సరాలు అనుభవములో లేక పోతు అతనికి దానిపై శాశ్వతముగా హక్కు ఉండదు అలాగే నేడు కూడా చట్టము ప్రకారము ఒకరికి సంబందించిన స్థలము గ్రామ పంచాయితీకి అప్పగిస్తే అతనికి దానిపై ఎలాంటి హక్కు ఉండదనినే విషయాన్ని నేటి ఇక్కడి పాలకులకు ఎందుకు తెలియడమ ఉ లేదని వారు ప్రశ్నించారు. సరే అలా అతనిక అప్పగించాలని అనుకుంటే ముందుగా అ కాలనీ ప్రజలకు దారి చూపిన పిదప అతనికి మీ చేతగాని తనాన్ని అప్పగించాలి. కాని ప్రజలకు ఇబ్బంది కలిగిస్తు అతనికి దారిని అప్పగించడము ఈపాలకులచేతనికి అసమర్థ పాలనకు 1000కుటుంబాలు నేడు రోడ్డున పడాల్సిన దుస్తితి దాపురించిందనా ్నరు. ఇది ఎంత మాత్రము ఉపేక్షించే పని పనికాదన్నారు. ఒక వేల్ల అతనిను బెదిరిస్తే కోర్టు వెల్లాలని చెప్పాలి కాని ఏకంగా మీరు దగ్గరుండి ప్రజలకు సంబందించిన రస్తాను ఎలా కొలతలు వేసి హద్దులు చూపిస్తారని వారు ప్రశ్నించారు.గతంలో తాము సర్పంచుగా ఉన్న సమయంలో అ వ్యక్తి ఇలాగే అడ్డు వస్తే తాము ఓప్పుకోలేదని అవతని వ్యక్తికి సపోర్టు కూడా చేశాడని కాని ఏమి కాలేదన్నారు. మీ చేత తనముతో 1000కుటుంబాలు అష్టదిగ్బంములో చిక్కుకున్నాయని విమర్శించారు ఒక్కరి కోసం 1000మందిని బలి చేశారు మరి ఈ జనానికి ఏమి న్యాయం చేస్తారని వారు ప్రశ్నించారు.

# జీడీపీ కాలువ కల్వర్టు గట్లను తవ్వేశారు..

**- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు ....**
**- రేడియం స్టిక్కర్స్ అయినా ఏర్పాటు చేయాలి**

**గోనెగండ్ల డిశంబరు 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు కుడి,ఎడమ కాలువల కల్వర్టు గట్లను కాంట్రాక్టర్,అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోకుండా పూర్తిగా తొలిగించి వేశారు.దీంతో వాహనాల రాక పోకలకు ఇబ్బందిగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు. కాంట్రాక్టర్,అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోకుండా కాలువ గట్లకు ఉన్న రాతి కట్టడాన్ని ఎందుకు తొలిగించారని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. దీంతో కల్వర్టుల దగ్గర మలుపును ప్రమాదన్ని సూచించే బోర్డులు గాని రెడియం స్టిక్కర్‌లు గాని లేక పోవడంతో రాత్రి పూట ప్రయాణం ప్రమాదకరంగా మారిందంటున్నారు. పిల్లిగుండ్ల, నెరుడుప్పల, బండగట్టు,ఎర్రబాడు,ఒంటెదుదిన్నె,గ్రామాలకు ఇదే దారి వెంటవెళ్లాల్సి ఉంది.ఈ గ్రామాలకు చెందిన విద్యార్థులు ఆటోలలో ప్రతి రోజు ఇదే దారి వెంట పాఠశాలకు వెలుతుంటారు. గత మూడేళ్ల క్రితం మలుపు దగ్గర ఆటో బోత్తా పడి విద్యార్థి మృతి చెందిన సంఘటన జరిగింది.పత్తికొండకు చాల మంది ఇదే దారి వెంట వాహనాల్లో వెలుతుంటారు. ఈరోడ్డు రద్దీగానే ఉంటుంది.జీడీపీ కట్ట ఎత్తు పెంచే కాంట్రాక్టర్ ముందు జాగ్రత్తలు పాటించకుండా జీడీపీ కుడి,ఎడమ కాలువలకు ఉన్న కల్వర్టుల రాతి కట్టడాన్ని తొలిగించడంతో రాత్రిపూట మలుపుల దగ్గర ప్రమాదాలు జరుగుతున్నాయి.గత రెండేళ్ల క్రితం కుడి కాలువ మలుపు దగ్గర ద్విచక్రవాహనంపై వెలుతున్న ఇద్దరు అదుపు తప్పి కాలువలో పడి మృతి చెందారు.ద్విచక్రవాహనాదారులు గాయాలపాలైన సంఘటన కోకొల్లలు ఇప్పటికై అధికారులు,కాంట్రాక్టర్ స్పందించి కల్వర్టు గోడ,సూచిక బోర్టులను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు



# కార్యకర్తలకు అండగా ఉంటాం

**- అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలను పరామర్శించిన నాయకులు**



**కౌతాళంరూరల్, డిసెంబర్10, ప్రభాతవార్త;** మండలంలోని ఎరిగేరి గ్రామంలో అనారోగ్యంతో బాధ పడుతున్న టీడీపీ పార్టీ కార్యకర్త హోటల్ గాజుల రవి తండ్రి గాజుల మల్లేశప్పని, ఎస్సీ సెల్ కార్యకర్త ఈరన్నని గ్రామంలో వారి స్వగృహానికి ఆదివారం వెళ్లి టీడీపీ సీనియర్ నాయకులు వల్లూరు అడివప్పగౌడ్, చెన్నబసప్ప, అల్లూరి వెంకటపతిరాజు పరామర్శిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధర్యం చెప్పెపరు. ఆస్పత్రి ఖర్చుల కోసం బాధితుడు ఈరన్నకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డితో మాట్లాడి టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు, లోకేష్, అచ్చెన్ననాయుడుదృష్టికి తీసుకెళ్లి అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఏ సమస్య వచ్చిన తమదృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్-1 ఇన్‌చార్జి వల్లూరు అడివప్పగౌడ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి, క్లస్టర్-3 ఇన్‌చార్జి వెంకటపతిరాజు, బీసీ సాధికారిక రాష్ట్ర నాయకులు సిద్ధు, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి రహిమాన్, ఎరిగేరి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బోయ బసవరాజు, చిదురా గిడ్డయ్య, పూజారి స్వామి, గబుగ రామాంజులు, కోల్లి ఆంజనయ్య, చెవులరామాంజులు,చాటం మర్రిస్వామి, గబుగనగేష్, వద్దే రంగస్వామి, గోవిందు, డేవిడ్, హరి, సైకిల్ షాప్ రంగస్వామి, చిదురా వెంకటయ్య, నరసప్ప, జలవాడి బజారి, రామాంజులు, గొల్ల సిద్ధయ్య, కౌతాళం పుగ్గి నాగప్ప, భీమయ్య, నరసప్ప, ఐటీడీపీ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డును పట్టించుకునే నాథులే కరువయ్యారు

**- సీపీఎం నాయకుల ఆరోపణ**



**మిడుతూరు, డిసెంబర్10, ప్రభాతవార్త;** రాష్ట్రంలో అంతర గ్రామీణ రహదారులు, ప్రధాన రహదారులు ధ్వంసమై ప్రజలు, ప్రయాణికులు బాధపడుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చలనం లేకపోవడం ఏమిటని సీపీఎం నాయకులు పి.పకీర్‌సాహెబ్, టి.గోపాలకష్ణ, సి.నాగన్న అన్నారు. ఆదివారం చౌటుకూరు నుంచి ఓర్వకల్ వెళ్లే రోడ్డును సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు బాధపడుతున్నా పాలకులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓర్వకల్ విమానాశ్రయానికి వెళ్లే రోడ్డు ఇంత అధ్వానంగా ఉందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇద్దరు ఎంపీలు, 14 మంది ఎమ్మెల్యేలు, అధికార పార్టీప్రరజలు ఇచ్చినప్పటికీ వారి సమస్యలు తీర్చడంలో ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈనెలలో సీఎం పర్యటనలో రోడ్డు బాగు చేయాలని నిరసన వ్యక్తం చేసి సీఎం దృష్టికి తీసుకుపోయేందుకు సీపీఎం పార్టీ కృషి చేస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చౌటుకూరు నుంచి ఓర్వకల్‌కు కొత్త రోడ్డు వేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నమద్దయ్య, షేక్షావలి, నాగార్జున, చంద్ర, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో అసాంఘిక శక్తులకు కళ్లం వేయండి

**గూడూరు,డిసెంబర్ 10, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలో సాగుతున్న అసాంఘిక శక్తులకు కళ్లం వేయాలని స్థానిక ప్రజలు పోలీసులకు విన్నవించుకుంటున్నారు. పట్టణంలో దొంగతనాలతో పాటు మట్కా,క్రికెట్ బెట్టింగ వ్యాపారాలు అడ్డుఅదుపులేకుండా సాగుతున్నాయని ఆరోపణలు వినవస్తున్నాయి. వీటిపై స్థానిక పోలీసులు కేవలం ప్రకటనలు చేయడం తప్ప ఆచరణలో అసాంఘిక శక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు పోలీసుల చర్యలపై విస్మయం చెందుతున్నారు. వీటి మాయల్లో పడిన తమ పిల్లలు చెడుమార్గాలను ఎంచుకుంటు వారి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని పిల్లల తల్లీదం డ్రులు వాపోతున్నారు. అడ్డుఅదుపులేకుండా సాగుతున్న అసాంఘిక కార్యక్రమాల వల్ల పట్టణంలో యువత సులభంగా డబ్బు సంపాదించుకునే ఆలోచనతో వారి భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారు. ఈ విషయంపై స్థానిక పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకొని అసాంఘిక శక్తులను నిర్వీర్యం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోండి

**బేతంచెర్ల,డిసెంబర్10,ప్రభాతవార్త:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ,ఇతర పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని స్పెషలాఫీసర్ డాక్టర్ అజయ్‌కుమార్ అన్నారు.వికసిత భారత్ సంకల్పయాత్ర మండల పరిధిలోని సిమెంట్‌నగర్‌కు ఆదివారం చేరుకుంది.ఈ సందర్భంగా సర ్పంచ్ ఎస్తేరమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది.స్పెషలాఫీసర్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో కేంద్ర,రా ష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్నా వివిధ పథకాలను వివరించడం జరిగింది.వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థిక సాధికారత సాధించాలని పేదరికం నుండి ప్రతిఒక్కరు అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంగన్న,ఈవోఆర్‌డీ రంగనాయకులు,మెడికల్ ఆఫీసర్ మెహతబేగం,ఎంఈవో సోమశేఖర్,ఏపీవో శేషన్న,అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తిప్పమ్మ,ఉపసర్పంచ్ మమత,వైసీపీ నాయకులు యాకోబ్,శంకరయ్య,బాబా కాశీం,సచివాలయ సెక్రటరీ రాజేష్,సిబ్బంది,అంగన్‌వాడీ కార్యకర్తలు,వాలంటీర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జగనన్నను మళ్లీ గెలిపించాల్సిన బాధ్యత మన పై ఉంది



**చాగలమర్రి,డిసెంబర్10,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు ఆగకుండా అమలుకావాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని వైఎస్సార్‌సీపీ నాయకులు చక్రంబీడీ అధినేత ముల్లా షబ్బీర్ పేర్కొన్నారు.ఆదివారం చాగల మర్రిలోని 5వ సచివాలయం పరిధిలో 19వ వార్డు గుంతపాలెం వీధిలో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే ఇంటింటికి వెళ్లి జగనన్న చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,బడుగు,బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు.ప్రజలు సంక్షేమ పథకాలు పెద్దఎత్తున అందాలంటే ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి,రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటేనే ఇంతకంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసిన వారికే ఓటువేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొమ్మండు నాగేంద్ర కుమార్,గృహసారథులు లైటింగ్ మహబూబ్ బేరాన్,ఆరిఫ్,వాలంటీర్లు,వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**అవుకు,డిసెంబర్10,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984-85 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థులు ఆదివారం పట్టణంలోని ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యను నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు.గురువులు బోధించిన విద్యాబుద్ధులు ఏ విధంగా ఉపయోగపడ్డాయో అందరితో పంచుకున్నారు. అనంతరం మరణించిన గురువులతోపాటు వారితోపాటు చదుకుని మృతి చెందిన తోటి విద్యార్థుల ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో గీత,సుబ్బలక్ష్మి, కాంచన, సుధామణి, కన్యకుమారి, ధనలక్ష్మి, లీలావతి, జి.వి.సుబ్రహ్మణ్యం, రామసుబ్బయ్య, భాస్కరశాస్త్రి,శ్రీనివాసులు,వాయునందగౌడ్,రహీమ్,వేటూరి రమణ, దేవంత్,రాంపుల్లయ్య,మహనంది,కోనేటి వెంకటశివుడు,మిరియాల రత్నమయ్య,నాగసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు ఐకమత్యంతో ఎదగాలి

**పత్తికొండ,డిసెంబర్10,ప్రభాతవార్త:** యాదవులందరూ ఐకమత్యంగా ఉండి ఆర్థికంగా,రాజకీయంగా ఎదగాలని యాదవుల హిమాలయస్వామి,రాంపుల్లయ్య,డాక్టర్ సుంకన్నలు అన్నారు.పత్తికొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు యాదవులు భారీ ర్యాలీ చేపట్టారు.స్థానిక రమ్య రిసార్ట్స్‌లో బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ కులస్థులందరూ ఐకమత్యంగా ఉండి ఆర్థికంగా,రాజకీయంగా,విద్య,వైద్యరంగాల్లో రాణించాలని సూచించారు.ఇటువంటి సమావేశాల వల్ల యాదవులు ఐక్యంగా ఉండేందుకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.జ్ఞానం పెంచుకుంటే ఎంతవరకైనా ఎదగవచ్చునని వారన్నారు.ప్రతి యాదవ కులస్థుడు వ్యాపారాల్లో బాగా అభివృద్ధి చెందాలని కులం ప్రాతిపదికన ఎంపి,ఎమ్మెల్యే సీటు ఇవ్వాలని పార్టీలకు అతీతంగా ఏ పార్టీలో టికెట్ ఇచ్చిన యాదవులందరూ కలిసి గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మోహనకృష్ణ,గుడిసె నరసింహయాదవ్,పందికోన మల్లికార్జున యాదవ్, బనగాని శ్రీనివాసయాదవ్,వాకటి శ్రీనివాసయాదవ్,బీమలింగప్ప యాదవ్,నరేష్ కుమార్ యాదవ్, ధనుంజయయాదవ్, వెంకటస్వామి యాదవ్,కూరగాయల శ్రీనుయాదవ్,సర్పంచ్ లెనిన్ బాబు యాదవ్,కోలంట్ల నాగరాజు యాదవ్, సర్పంచ్ విజయలక్ష్మియాదవ్,తేర్నేకల్ శ్రీనుయాదవ్,పెండేకల్ మధుయాదవ్,క్రాంతికుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# నేషనల్ గేమ్ క్రీడాకారిణి సమీరాకు ప్రోత్సాహం



**ఆళ్లగడ్డ, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మండల పరిధిలోని ఆర్ క్రిష్ణాపురం గ్రామానికి చెందిన జంప్‌రోప్ నేషనల్ గేమ్ క్రీడాకారిణి సి సమీరా థాయ్‌లాండ్ వెళ్తున్న సందర్భంగా జనసేన పార్టీ ఆళ్లగడ్డ తాలూక నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి ఆదివారం తమ కార్యాలయంలో ఆమెను అభినందించి నేషనల్ గేమ్‌లో మొదటిస్థానంలో విజేతగా నిలవాలని ఆశీర్వదించి ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ జనసేన పార్టీ నాయకులు ఇరిగెల సూర్యనారాయణరెడ్డి, రత్నమయ్య, సమీరా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో లక్షదీపోత్సవం

**- కార్తీక వనభోజనాలు ఏర్పాటు..**

**వెల్దుర్తి,డిసెంబర్10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన భీమలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం లక్షదీపోత్సవం,కార్తీక వనభోజనాల కార్యక్రమం శ్రీ భీమలింగేశ్వర భక్త సమాజం,గ్రామప్రజలు,పెద్దలతో కలిసి నిర్వహించారు.ముందగా స్వామి వారికి కళ్యాణం జరిపించి నాగభరణం,కిరీటంను అలంకరించారు.గ్రామోత్సవం చేసి కార్తీకవన భోజనాలు చేపట్టారు.అనంతరం లక్షదీపోత్సవ కార్యక్రమంలో కార్తిక దీపాలను వెలిగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లక్ష్మీరెడ్డి దంపతులు,గ్రామపెద్దలు,ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సగరులు అని రంగాల్లో రాణించాలి

**: కార్తిక వనభోజనానికి తరలివచ్చిన సగర బంధువులు**



**కర్నూలు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** సగరులు ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలని సగర/ ఉప్పర సంఘం జిల్లా అధ్యక్షుడు బి. సత్యన్న అన్నారు. ఆదివారం కర్నూలు పట్టణ సమీపంలోని గుత్తి పెట్రోల్ వావిలాల ఫంక్షన్ హాల్లో జిల్లా భగీరథ ఉప్పర సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన భోజన కార్యక్రమాన్ని కర్నూలు జిల్లా అధ్యక్షుడు బి సత్యన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వావిలాల కృష్ణమూర్తి, సిల్వర్ జూబ్లీ కాలేజీ ప్రొఫెసర్ పార్వతి దేవి, ఎక్సైజ్ సిఐ, మాజీ జిల్లా అధ్యక్షుడు కోడుమూరు రాముడు, ఏపీ వీరన్న తదితరులు హాజరయ్యారు. ముందుగా కార్తీక మాసం సందర్భంగా వన దేవతకు, భగీరథ మహర్షికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ... సగరులు అన్ని రంగాలలో ఎదగాలని, మన హక్కుల కోసం పోరాటం చేయాలని, మనము భగీరథ వారసులమని నిరూపించాలని తెలిపారు. సగరులు ఐక్యతతో కలిసి ముందుకుపోయి అభివృద్ధి చెందాలని సూచించారు. సమావేశం అనంతరం మహిళలకు, పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మన భోజన కార్యక్రమానికి కర్నూలు జిల్లా నలుమూలల నుండి సగరులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. సగర సంఘము నాయకులు, సగరులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**బేతంచెర్ల,డిసెంబర్10,ప్రభాతవార్త:**



కార్తీకమాసం సందర్భంగా బేతంచెర్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక గోపాల్‌కృష్ణ బృందావనం ఆవరణంలో వనభోజన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ గౌడ కులస్థులు రాజకీయంగా, సామాజికంగా, విద్య, వైద్యరంగాల్లో రాణించాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం లోకేష్ గౌడ్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గౌడ సంఘం ప్రతినిధుల చేతుల మీదుగా ఆవిష్కరింపజేయడం జరిగింది.ముందుగా అర్చకులు చిరంజీవి ఆధ్వర్యంలో ఉసిరిచెట్టు,రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగసురేంద్ర,ఎంబాయి వెంకటేశ్వరగౌడ్,వేణుగోపాల్ గౌడ్,విజయ్‌భాస్కర్ గౌడ్,కొలుములపల్లె వెంకటేశ్వరగౌడ్,లోకేష్ గౌడ్,మోహన్‌గౌడ్,అధిక సంఖ్యలో మహిళలు,గౌడ కులస్థులు పాల్గొన్నారు.

# హిందు సమ్మేళనంను జయప్రదం చేయండి

**వెల్దుర్తి,డిసెంబర్10,ప్రభాతవార్త :** హిందు సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు రామాంజనేయులు,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్య క్షులు వి.యం.హరిసింహానాయుడు అన్నారు.స్థానిక కార్యాలయంలో ఆదివారం వారు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 15న బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలోని భీమలింగేశ్వరస్వామి దేఆవలయంలో హిందు సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి ఆత్మీయ హిందు బంధువులంతా హజరవ్వాలని కోరారు.ఈ కార్యక్రమానికి ఆధ్యాత్మిక గురువులు తదితరులు వస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవహక్కుల దినోత్సవం



**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం నందమూరినగర్‌లోని స్టార్ సొసైటి అధ్వర్యంలో నిర్వహించబడుతున్న నిరాశ్రయుల వసతి గృహం నందు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రపంచ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ హ్యూమన్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ మేకల వెంకటన్న అధ్వర్యంలో హ్యూమన్ రైట్స్‌డే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కులు కాపాడుకోవడంలో మనపాత్ర తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రాబోయే రోజుల్లో ప్రతి మనిషి తమ హక్కులను కాపాడుకునేందుకు మా యొక్క హ్యూమన్ రైట్స్ ద్వారా భూ సంస్కరణలు ప్రజా చైతన్యం, విద్య, వైద్యం పట్ల అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. ఆదివారం నంద్యాలలోని స్టార్ సొసైటి విద్యార్థులకు బెడ్‌షిట్‌లు, స్వీట్లు పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో డా.ఎల్ ఇమ్మానియేల్, హ్యూమన్ రైట్స్ కార్యవర్గ సభ్యులు స్టేట్ ప్రెసిడెంట్ దేవిశెట్టి హారిష్‌బాబు, పేరూరు విజయ్, టిఎస్ సత్యం, బైసాని రవి, నిచ్చెనమెట్ల రామయ్య, జె రత్నరాజు, హరిప్రసాద్, బి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల గురించి తెలుసుకోవాలి



**ఆదోనిలీగల్, డిసెంబర్10, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ మానవ హక్కుల గురించి తెలుసుకోవాలని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.బాలస్వామి అన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ హక్కులు, వాటి ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. హక్కుల సాధనకై పోరాటాలు కూడా చేయొచ్చని, రాజ్యాంగం కల్పించిన హక్కు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు అయ్యప్ప, ఎర్రిస్వామి, గోపాల్‌రెడ్డి, విరుపాక్షప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాను సమగ్రంగా విచారణ చేపట్టండి

**- పత్తికొండ నియోజకవర్గ ప్రత్యేక అధికారి**



**వెల్దుర్తి,డిసెంబర్10,ప్రభాతవార్త :** ఓటరు జాబితాను సమగ్రంగా విచారణ చేపట్టాలని పత్తికొండ నియోజకవర్గ ప్రత్యేక అధికారి,సర్వశిక్ష అభియాన్ పిఓ వేణుగోపాల్ అన్నారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆదివారం ఆయన తహశీల్దార్ శివరాముడు అధ్యక్షతన బిఎల్‌ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్న వాటిని గుర్తించాలన్నారు.ఓటరు అభిప్రాయం మేరకు ఒకే ఓటు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఓటర్ నమోదు,సవరణ,తొలగింపు ధరఖాస్తులను విచారించి ఎన్నికల అధికారికి పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు,ఇతర సిబ్బంది,బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా కార్తీక వనభోజనం

**- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



**బనగానపల్లె,డిసెంబర్10,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కాశయ్యతోట ఆవరణంలో బనగానపల్లె పట్టణ హోటల్స్ టీస్టాల్ బేకరి అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి,అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,కర్నూలు జిల్లా హోటల్ అసోసియేషన్ సెక్రటరీ విజయ్‌కుమార్‌రెడ్డి,వైసీపీ నాయకులు అబ్దుల్ ఫైజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అతిథులకు అసోసియేషన్ సభ్యులు శాలువలు కప్పి పూజలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణ హోటల్స్ టీ స్టాల్ బేకరి అసోసియేషన్ ఆధ్వర్యంలో కులాలకు,మతాలకు అతీతంగా కార్తీకమాస వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని దీన్ని స్ఫూర్తిగా తీసుకుని తాను కూడా వచ్చే సంవత్సరం కార్తీకమాసంలో నియోజకవర్గంలో అన్ని కులాల,మతాల వారికి కార్తీకమాస వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె హోటల్స్ టీస్టాల్ బేకరి అసోసియేషన్ అధ్యక్షులు సంగం హోటల్ హైదర్,వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, సెక్రటరీ శ్రావణ్‌కుమార్,రాయల్‌కూల్‌డ్రింక్ సుబ్బరాయుడు,గౌరవ సలహాదారుడు గుడ్‌మార్నింగ్ హోటల్ అధినేత సజ్జాత్ హుస్సేన్,ప్రసాద్,వేణు,శంకర్ నాయక్,చాంద్,బాషా,గౌస్,రెహన్,బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

